ప్రజాశక్తి

మంగళవారం 2 జనవరి 2024

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

టిడిపికి తలనొప్పి



పాదయాత్ర నిర్వహిస్తున్న మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి (ఫైల్‌ఫొటో)

బయటపడుతున్న కుమ్ములాటలు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలో తెలుగుదేశంలో అంతర్గత కుమ్ములాటలు బయట పడుతున్నాయి. నర్సీపట్నం నియోజకవర్గం మినహా మిగిలిన చోట సొంతపార్టీలోనూ, మిత్రపార్టీ జనసేన నుంచీ సమస్యలు ముందుకొస్తున్నాయి. ఎన్నికలు సమీపిస్తు ఒడడంతో తమ పట్టు పెంచుకొని సీటు సంపాదించుకోవాలన్న ఆరాటం అందరిలో మొదలైంది. కొన్ని నియోజకవర్గాల్లో అంతర్గతపోరు టిడిపిలో వుండగా, ఇవేవీలేనిచోట మిత్రపార్టీ జనసేన నాయకత్వం నుంచి సమస్యలు ముందుకొస్తున్నాయి. ఈ పరిణామాలు టిడిపి శ్రేణులను ఆందోళనకు గురిజేస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించు కోవడానికి తగిన సహకార వాతావరణం కిందలేకపోవడంతో పోటీ చేయాలనుకున్న అభ్యర్థులూ పోటీ చేయడానికి ఆలోచిస్తున్నారు. మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పార్టీ అనుమతి లేకుండా ఆ నియోజకవర్గంలో పాదయాత్ర చేయడాన్ని పార్టీ సీరియస్‌గా తీసుకుంది. ఎన్నికలు సమీపించే నాటికి నియోజకవర్గంలో తన అనుచరులను ఒకచోటకు తీసుకురావడానికి ఆయన పాదయాత్రను ఎంచుకున్నారు. దీనిపై టిడిపి అధిష్టానం గత నెల 28న షోకాజ్ నోటీసు గవిరెడ్డికి ఇచ్చింది. పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న పాదయాత్రపై వివరణ జనవరి రెండు నాటికి ఇవ్వాలని పేర్కొంది. ఈ పరిస్థితుల్లో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పివిజి కుమార్‌కు టిక్కెట్ ఇచ్చినా ఆయన విజయానికి గవిరెడ్డి సహకరించే పరిస్థితి దాదాపు వుండదని పలువురు చెబుతున్నారు. ఎన్నికలు సమీపించే నాటికి ఈ వైరం మరింత ఎక్కువ కానుంది. ఈ ఇద్దరితో పాటు పైలా ప్రసాదరావు ఎమ్మెల్యేగా పోటీచేయడానికి కుతూహలం చూపుతున్నారు.

చోడవరం టిక్కెట్‌ను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బత్తుల తాతయ్యబాబు ఆశిస్తుండగా వచ్చే ఎన్నికల్లో పోటీచేయాలని మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు తీవ్రంగానే ప్రయత్నిస్తున్నారు. ఇక్కడా మిగతా 2లో..

25కు చేరిన కోవిడ్ కేసులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ నగరంలో కోవిడ్ కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సోమవారానికి కోవిడ్ సోకి చికిత్స పొందుతున్న వారు 25 మంది ఉన్నారని ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు మీడియాకు తెలిపారు. వీరిలో ఐదుగురు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా, 20 మంది హోం ఐసోలేషన్‌లో ఉన్నారని వెల్లడించారు. వేవ్ స్టార్ట్ అయ్యాక ఇంత వరకూ 598 మందికి పరీక్షలు నిర్వహించగా 38 మందికి పాజిటివ్ వచ్చిందని తెలిపారు.

ఇదిలా ఉండగా సోమవారం చేపట్టిన పరీక్షల్లో పది మందికి పాజిటివ్ వచ్చిందని, వారంతా హోం ఐసోలేషన్‌లో ఉన్నారని చెప్పారు.

నేటి నుంచి రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష

- 605 శిబిరాలు ఏర్పాటు
- 72 రకాల వైద్య పరీక్షలు నిర్వహణ
- విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లాలో మంగళవారం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) రెండో విడత కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలతో పాటు అన్ని మండలాల్లో ఈ నెల 2 నుంచి జూన్ 30 వరకు 24 వారాల పాటు శిబిరాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ చేసినట్లు పేర్కొంటూ షెడ్యూల్ వివరాలను సోమవారం వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 605 చోట్ల వైద్య శిబిరాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. అందులో పట్టణ ప్రాంతంలో 551 శిబిరాలు, మండలాల్లో 54 చోట్ల ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి మండలంలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో రెండు శిబిరాలు, పట్టణ ప్రాంతంలో ప్రతి బుధ, గురువారాల్లో రెండు ఆరోగ్య సురక్ష శిబిరాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి నెలా వంద శిబిరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి వైద్య శిబిరం వద్ద నలుగురు వైద్యుల బృందం ఉంటుందని, అందులో ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు ఉంటారని తెలిపారు. పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల వద్ద జరిగే ఈ క్యాంపుల కోసం రిజిస్ట్రేషన్ కౌంటర్, హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపుల్లో పట్టణ ప్రాంతాల్లో 72 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా చేస్తారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 172 రకాల మందులను, గ్రామీణ ప్రాంతంలో 92 రకాల మందులను రోగులకు ఉచితంగా అందజేయనున్నట్లు వివరించారు. ఆశ, ఎఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించి ఎక్కువ మంది నమోదయ్యేలా చూడాలన్నారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

▶ వార్త 7లో..

రోడ్డు ప్రమాదంలో ఆశావర్కర్ దుర్మరణం

▶ వార్త 6లో..

అత్యాచార నిందితులను శిక్షించాలి

▶ వార్త 3లో..



మాట్లాడుతున్న కమిషనర్ సాయికాంత్ వర్మ

ప్రపంచ ఖ్యాతే లక్ష్యంగా విశాఖ నగరాభివృద్ధి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, విశాఖ నగరాన్ని పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దుతూ.. ప్రపంచ ఖ్యాతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ తెలిపారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో కార్పొరేటర్లు, అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. 2023 మంచి ముగింపుగా నిలిచిందని, 2024లో మరిన్ని మెరుగైన ప్రాజెక్టుల అభివృద్ధి కోసం జివిఎంసి కృషి చేస్తుందని తెలిపారు. సమ్మెలో ఉన్న జివిఎంసి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, బాణాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



నర్సీపట్నంలో మోకాళ్లపై నిల్చొని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు



విశాఖలో పోస్టు కార్డు ఉద్యమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు

సర్కారుపై సమరం

కొనసాగుతున్న సమ్మెలు

విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో అంగన్‌వాడీ, సమగ్ర శిక్ష, మున్సిపల్ కార్మికుల సమ్మెలు జోరుగా సాగుతున్నాయి. కొత్త సంవత్సర వేళ సమ్మె శిబిరాలను కార్మికులు నినాదాలతో హోరెత్తించారు. సమస్యలను పరిష్కరించే వరకూ పోరాటం కొనసాగుతుందని తేల్చిచెప్పారు.

(వార్తలు లోపలి పేజీల్లో..)



విశాఖ సూయజ్ ఫారం వద్ద మున్సిపల్ కార్మికుల వంటావార్పు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



వికలాంగులకు శుభాకాంక్షలు చెబుతున్న ఎంపీ సత్యవతి

విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రీటింగ్స్ చెప్పుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు. పలువురు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

పద్మనాభం : పద్మనాభం మండలంలోని పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పాండ్రంగి గ్రామంలోని మాజీ మంత్రి ఆర్ఎస్‌డిపి అప్పలనరసింహరాజు నివాసానికి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండల వైసిపి కార్యాలయంలో ఉన్న జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ గిరిబాబు, మండల ప్రజాపరిషత్తు అధ్యక్షులు రాంబాబు, మండల వైసిపి అధ్యక్షులు లక్ష్మణరావుకు మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

భీమునిపట్నం : ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును క్యాంప్ కార్యాలయం వద్ద వైసిపి నాయకులు, కార్యకర్తలు, పలువురు అధికారులు పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పద్మనాభం మండలం పాండ్రంగిలో ఉన్న మాజీ మంత్రి ఆర్ఎస్‌డిపి అప్పలనరసింహరాజును పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు, రూరల్ మండల అధ్యక్షులు డిఎఎన్.రాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, మండల జెడ్‌పిటిసి సభ్యులు గాడు వెంకటప్పడు, సింగనబంద సర్పంచ్ గాడు వెంకట నారాయణ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

చిప్పాడ దివీస్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో దివీస్ జనరల్ మేనేజర్లు ఎంఎస్ఎన్.రావు, వైఎస్.కోటేశ్వరరావు తదితరులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ట్రైనర్ సుధ, సిఎస్ ఆర్ అధికారి సురేష్‌కుమార్, ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు.

భీమిలి ఎండిఒ కార్యాలయంలో ఎంపిపి దంతులూరి వెంకట శివ సూర్య నారాయణ రాజును పలువురు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఎండిఒ డాక్టర్ జానకి, ఇఒపిఆర్‌డి అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శులు, ఎంఇఒ 1, 2 ఎం.శివరాణి, జయప్రద, ఉపాధ్యాయులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచులు పొట్నూరు చాయాగౌతమి, సమ్మిడి శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యులు చెల్లూరి నగేష్‌బాబు, వైసిపి మండల అధ్యక్షులు గాడు శ్రీను తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

గాజువాక : తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నపిల్లలు ఆటలు, డ్యాన్స్‌లు ప్రదర్శించారు. మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. కోలాటం కూడా నిర్వహించారు. యువతీ యువకులు ఆనందోత్సవాల మధ్య డ్యాన్స్ చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాలస్తీనాకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు, తవిటయ్య, రామన్న, శ్రీనివాస్‌చౌదరి, శంకరరావు, మణి, వరలక్ష్మి పాల్గొన్నారు.

సీతమ్మ ధార : ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో పార్టీ సమన్వయకర్త కెకె.రాజు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చొక్కాకుల లక్ష్మి, వెంకటరావు, కటుమూరి సతీష్, బాణాల శ్రీనివాసరావు, అల్లు శంకరరావు, చల్లా రజిని, ఈశ్వరరావు, కంటిపాము కామేశ్వరి, నియోజకవర్గ కార్పొరేటర్లు పాల్గొన్నారు. కెకె.రాజుకు రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డేటి కిరణ్, రాము కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సాయి కాంత్ వర్మ, విశాఖ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యర్‌ను కెకె.రాజు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

తెలుగుదేశం అధినేత చంద్రబాబును యువ నాయకుడు ఆడారి కిషోర్ కుమార్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కెవిఆర్ ఎస్టేట్స్ ఆఫీస్ వద్ద నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కాయల వెంకటరెడ్డి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ కుటుంబ సభ్యులు, వైసిపి కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు వెంకటరెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో కాయల సూరారెడ్డి పాల్గొన్నారు

ఆనందపురం : ఆనందపురం జంక్షన్‌లో జనసేన రూరల్ పార్టీ కార్యాలయంలో తమ్మిన అప్పలరాజు ఆధ్వర్యాన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా భీమిలి ఇన్‌ఛార్జి డాక్టర్ సందీప్ పంచకర్ల హాజరై కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో శాకరి శ్రీనుబాబు, మజ్జి శ్రీను, అప్పలరాజు, శివకృష్ణ, బాలు, జానకి కృష్ణ, గోవిందు, డాక్టర్ పిన్నింటి సన్యాసిరావు, ప్రశాంత్, సురేష్ పాల్గొన్నారు.

ములగాడ : 60వ వార్డు పరిధి అశోక్‌నగర్ ప్రధాన కూడలి వద్ద వైసిపి నగర ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు ఆధ్వర్యాన నిర్వహించారు. కేక్ కట్ చేసి స్థానికులకు, పిల్లలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కామాక్షి, సుబ్బలక్ష్మి, కనక, వరలక్ష్మి, కె.మణి, డీజే మనోహర్, ఆర్.శ్రీను, ఆర్.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : నూతన సంవత్సరం వేడుకలతో పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, నాయకుల ఇల్లు అధికారులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో కిక్కిరిశాయి. జిల్లాలో పలు ప్రాంతాల నుంచి అధికారులు, నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు ఉదయం నుంచి నాయకుల ఇళ్లకు క్యూ కట్టారు. మాజీమంత్రి కొణతాల రామకృష్ణ, అనకాపల్లి వర్తక సంఘం అధ్యక్షులు కొణతాల లక్ష్మీనారాయణ, కొణతాల రఘునాథ్ కొణతాల సుబ్రమణ్యం ఘాట్లో, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, వైసిపి పార్లమెంటరీ నియోజకవర్గం పరిశీలకులు దాడి రత్నాకర్ పెద్ద రామస్వామి కళ్యాణ మండపంలో, ఎంపీ సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు తమ క్యాంపు కార్యాలయంలో, ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) స్వగహంలో, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఇంటి వద్ద, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కార్యాలయంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, బైపాస్ రోడ్డు జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కరరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు బారులు తీరారు. నాయకులను కేకులు గజమాలలు, పూల బొకేలు సాలువాలు, జ్ఞాపికలు, పూలదండలతో ముంచెత్తారు. ఆయా కార్యాలయాల్లో ముందుగా నాయకులు చేత కేక్ కట్ చేయించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తమ తమ నాయకులతో సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు పోటీ పడ్డారు. శ్రీ నూకాంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకష్ణ, ఈవో బండారు ప్రసాద్,జీవీఎంసీ కార్పొరేటర్లు కొణతాల నీలిమభాస్కర్, పీలా లక్ష్మీసౌజన్య రాంబాబు, ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ డాక్టర్ పి వి కే జగన్నాధరావు, టిడిపి నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు మాదంశెట్టి నీలబాబు మల్ల గణేష్ ఉగ్గిన రమణమూర్తి కుప్పిలి జగన్ కోట్ని రామకష్ణ బొడ్డేడ మురళి దూలం ప్రసాద్ విల్లూరి రమణబాబు పెనుమత్స సాయి రాజు శుభాకాంక్షలు తెలియజేశారు.



న్యూ ఇయర్ వేడుకల్లో కాయల వెంకటరెడ్డి

జిల్లా ఎస్‌పి కార్యాలయంలో...

జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి కె.వి.మురళీక నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేసి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణ రావు, నర్సీపట్నం ఎఎస్‌పి అధిరాజ్ సింగ్ రాణా, డిఎస్‌పిలు వి.సుబ్బరాజు, కె.వి. సత్యనారాయణ, పి.శ్రీనివాసరావు, మల్ల మహేశ్వరరావు, పి.నాగేశ్వరరావు, ట్రైనీ డిఎస్పి భవ్య, ఎఒ బి.శారద, సెబ్ ఎఇఎస్ షేక్ మీరా సాహెబ్, సిఐలు లక్ష్మణమూర్తి, పైడపు నాయుడు, చంద్రశేఖర్, అప్పలనాయుడు, రామకష్ణారావు, సతీష్, వెంకట్రావు, కోటేశ్వర బాబు, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ వెంకటచిట్టి పాల్గొన్నారు.

రిక్షా కార్మికులకు దుప్పట్లు పంపిణీ

అనకాపల్లి ఆర్‌టిసి బస్‌స్టాండ్ వద్ద అనకాపల్లి రిక్షా కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ సూదికొండ మాణిక్యాలరావు అధ్వర్యంలో న్యూఇయర్ కేక్ కట్ చేసి రిక్షా కార్మికులకు పంపిణి చేశారు. సామాజిక సేవకులు కాండ్రేగుల శ్రీరామ్ ఆర్థిక సాయం తో రిక్షా కార్మికులకు దుప్పట్లు పంపిణి చేశారు.. రిక్షా కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్సులు గురుంపల్లి వెంకటరావు, అప్పారావు, జగ్గారావు, డేవిడ్, నారాయణ పాల్గొన్నారు.

వికలాంగులకు ఎంపీ సత్యవతి శుభాకాంక్షలు

స్థానిఎంపీ డాక్టర్ బివి.సత్యవతి వికలాంగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఎంపీ సత్యవతి తన కోటా నిధులు రూ.కోటి 50 లక్షలతో వికలాంగులకు ఉపకరణాల పంపిణీపై వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బుగిడి నూక అప్పారావు హర్షం వ్యక్తంచేసి ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బుద్ధ ధనలక్ష్మి, ఆడారి అన్నపూర్ణ,వి. శ్రీనన్న, చవితిన కష్ణవేణి, పెట్ల సన్యాసిరావు, పి నర్సింగరావు పాల్గొన్నారు.

సమన్వయంతో ముందుకు వెళదాం :కలెక్టర్

కొత్త సంవత్సరంలో సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దామని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లాలోని ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్‌కు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, ట్రైని కలెక్టర్ స్మరణ్ రాజ్, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి లకు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

చోడవరం: స్థానిక వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీకి పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ జి మల్లునాయుడు ఇంటి వద్దకు వెళ్లి టిడిపి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు. కార్యక్రమాల్లో ఎంపీపీ గాడి కాసు, వైసిపి మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, టిడిపి మండల అధ్యక్షుడు బొడ్డేటి నాగ గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడవక సత్యారావు, మాజీ ఎంపీపీ జి వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఎంతో ఉత్సాహంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత స్వగృహంలో సోమవారం న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజవర్గం నుండి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరై అనిత కు పుష్పగుచ్చాలు అందజేసి, న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. నక్కపల్లిలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ గృహంలో జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్ఆర్ సీపీ మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు.

గొలుగొండ: మండలంలోని పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఏఎల్ పురంలో వైసిపి నాయకులు, నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర నాయుడు ఇంటి వద్ద న్యూ ఇయర్ సందడి నెలకొంది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు.

విశాఖ కలెక్టరేట్ : నూతన సంవత్సర వేడుకలు విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఆధ్వర్యంలో ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. రెవెన్యూ అసోసియేషన్ రూపొందించిన వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర రెడ్డి, డిసిపి శ్రీనివాసరావు, పలు సంస్థల నిర్వాహకులు కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ పిలుపునందుకొని పలువురు అధికారులు, సిబ్బంది జిల్లాలోని పేదల సహాయార్థం ఏర్పాటు చేసిన 'సంజీవని నిధి'కి విరాళాలు అందజేశారు. వారిని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ నిధికి జిల్లా కలెక్టర్ మల్లికార్జున తన తొలి విరాళాన్ని అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.



తోకాడ సమైక్య అపార్టుమెంట్‌లో సంబరాలు

టిడిపికి తలనొప్పి

(మొదటి పేజీ తరువాయి..)

ఇద్దరి నాయకుల మధ్య సఖ్యతలేదు. అనకాపల్లి నుంచి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు ఎవరి ప్రయ్నతాలు వారు చేసుకుంటున్నారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో వీరిద్దరూ పోటీపడి ఫ్లెక్సీలు పెట్టారు. ఎవరి బలం వారు చూపించుకొనే ప్రయత్నం చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం నుంచి ప్రస్తుతం టిక్కెట్ కోసం పోటీలేకపోయినా మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత పట్ల ఆ పార్టీ క్యాడర్‌లో వ్యతిరేకత వుంది. ఆమెకు టిక్కెట్ కేటాయిస్తే తాము సహకరించబోమని స్వయానా లోకేష్‌కు ద్వితీయ శ్రేణి నాయకులు తేల్చిచెప్పారు. దీంతో ఇక్కడా టిక్కెట్ కేటాయింపుపై పునరాలోచించాల్సిన పరిస్థితి ఆ పార్టీ అధిష్టానానికి ఏర్పడింది. పెందుర్తి, యలమంచిలి నియోజకవర్గాల్లో టిక్కెట్లపై టిడిపిలో పోటీ లేకపోయినా జనసేన నుంచి సమస్య ఎదురుకానుంది. పెందుర్తి నుంచి పోటీచేయాలని మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పోటీకి సిద్ధపడుతుండగా ఆ స్థానం నుంచి జనసేన తరపున పోటీచేయాలని మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ప్రయత్నిస్తున్నారు. పెందుర్తి టిక్కెట్‌ను సాధించుకొనేలా ఆయన పట్టుబడుతున్నారు. ఆ హామీతోనే ఆయన వైసిపిని వీడి జనసేనలోకి వెళ్లినట్లు ప్రచారం వుంది.

యలమంచిలి నుంచి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పోటీచేయడానికి తాను సిద్ధపడుతూ, క్యాడర్‌ను సిద్ధంచేస్తుండగా అక్కడి నుంచి పోటీచేయడానికి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సుందరపు విజయ్‌కుమార్ గట్టి ప్రయత్నం చేస్తున్నారు. సీట్ల సర్దుబాటులో పెందుర్తి, యలమంచిలి నియోజకవర్గాలు జనసేనకు లభిస్తాయన్న ఆశతో జనసేన నాయకులున్నారు. కిందిస్థాయిలో ప్రచారం కూడా చేస్తున్నారు. దీన్ని టిడిపి నాయకులు జీర్ణించుకోలేకపోయినా.. బయటకు ఏమీ అనలేకపోతున్నారు. ఈ రెండు చోట్ల నుంచీ తామే పోటీ చేస్తామని కింది స్థాయిలో చెప్పుకుంటున్నారు. నర్సీపట్నం నియోజక వర్గంలో పార్టీ నుంచిగానీ, జనసేన నుంచిగానీ ఇంతవరకు పోటీ కన్పించకపోవడంతో అయ్యన్నపాత్రుడుకు ఈ తరహా తలనొప్పులు లేవు

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-సీతమ్మధార : రహదారులు భవనాల శాఖ విశాఖపట్నం జిల్లా అసోసియేషన్ 2024 నూతన సంవత్సర టేబుల్ కేలండర్‌ను అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చల్లపురెడ్డి జగన్మోహన్‌రావు ఆధ్వర్యాన పర్యవేక్షక ఇంజినీర్ కె.కాంతిమతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.అప్పారావు, కోశాధికారి ఎ.వెంకటతేజచౌదరి, గౌరవాధ్యక్షులు వివిఎస్.సుబ్రహ్మణ్యం, జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.ఎ.ఖాదర్, వివిఎస్.నితాయి తదితరులు పాల్గొన్నారు.

గ్యాంగ్ రేప్ నిందితులపై సమగ్ర విచారణ జరపాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : గ్యాంగ్‌రేప్ ఘటనపై మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించిన మహిళా కమిషన్ సమగ్ర విచారణ చేపట్టాలని, ఘటన పూర్తి వివరాలు తెలియజేయాలని విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్‌కు లేఖ రాశారు. నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. బాధిత బాలిక వివరాలను గోప్యంగా ఉంచడంతోపాటు వైద్య సదుపాయం, రక్షణ కల్పించాలని ఆదేశించారు.



గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఎండిఒ జానకి

ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఎపి టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యాన 110 మంది ఉపాధ్యాయులకు సోమవారం గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఎండిఒ డాక్టర్ జానకి, ఎంఇఒలు 1, 2 ఎం.శివరాణి, జయప్రద ద్వారా గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.సన్యాసినాయుడు, మహాలక్ష్మినాయుడు, జిల్లా అకడమిక్ సెల్ సభ్యులు దాలయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

శేరిఖాండంలో కుంకుమార్చన

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని శేరిఖాండం గ్రామంలో విశాఖకు చెందిన కనకమహాలక్ష్మి దేవాలయం ఆధ్వర్యాన సోమవారం అమ్మవారి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పి.తులసి తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన సింహగిరి

ప్రజాశక్తి-సింహాచలం: కొత్త సంవత్సరం సందర్భంగా సింహగిరి సోమవారం భక్తులతో కిటకిటలాడింది. భక్తుల రద్దీ దృష్ట్యా అంతరాలయ దర్శనం నిలిపివేశారు. దర్శన అనంతరం స్వామి ప్రసాదానికి కూడా భక్తులు క్యూ లైన్‌లో గంటలు తరబడి వేచి ఉండాల్సి వచ్చింది.

సామాన్య భక్తులకు ఇక్కట్లు

విఐపిల రద్దీతో సామాన్య భక్తులు తీవ్ర అవస్థలు పడ్డారు. విఐపి టికెట్ కౌంటర్ వద్ద సిఫార్సులతో వచ్చిన వారితో చాంతాడైన క్యూలైన్ ఏర్పడడంతో సిబ్బంది వారికి సర్ది చెప్పలేక తీవ్ర అవస్థలు పడ్డారు. విఐపిల రాక సమయంలో వారిలో పాటు సామాన్య భక్తులు లోపలకు వెళ్లేందుకు యత్నించడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

ఈడీ అజయ్‌కుమార్‌కు సిఐటియు అభినందనలు



ఈడీని అభినందిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : ఈడీ వర్క్స్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు స్వీకరించిన అజయ్‌కుమార్ సోప్తిని సిఐటియు నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ, ప్లాంట్ ఉత్పత్తి, ఉత్పాదకతను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. అందుకనుగుణంగా సిఐటియు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. ప్లాంట్‌లో కార్మికులకు పని అనుకూల వాతావరణాన్ని ఏర్పాటుచేయాలని కోరారు. ప్లాంట్‌కు పూర్వ వైభవాన్ని తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ప్లాంట్ ఉత్పత్తి స్థాయిని పెంచి భారతదేశంలో ప్రత్యేక పరిశ్రమగా నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వై.టి.దాస్, యు.రామస్వామి, యు.వెంకటేశ్వరరావు, శ్రీనివాసరాజు, మధుసూదనరావు, పూర్ణ, ఎం.దానయ్య, యు.అప్పలరాజు, పట్టా రమేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి -భీమునిపట్నం : విశాఖ 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 17 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు భాగం లక్ష్మి డిమాండ్‌చేశారు. కెవిపిఎస్ భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యాన సోమవారం స్థానిక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కాలనీ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విదేశీ హీన సంస్కృతి, అశ్లీల చిత్రాలు యువతను పెడదారి పట్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ తరహా ఘటనలు జరగకుండా ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, లక్ష్మి, రామలక్ష్మి, గౌరి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



భీమిలిలో నిరసన తెలుపుతున్న కెవిపిఎస్ నాయకులు

జిమ్‌సర్ విద్యార్థుల సందడి



సూక్ష్మ కణజాల అంశాలపై రంగవల్లులు

ప్రజాశక్తి -మధురవాడ : వైద్య విద్యలో తాము అభ్యసిస్తున్న సాంకేతిక అంశాలను రంగవల్లికల రూపంలో ఆవిష్కరిస్తూ గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) వైద్య విద్యార్థులు సోమవారం సృజనాత్మకతను ప్రదర్శించారు. జిమసర్ వైద్య కళాశాల ఆవరణలో జరిగిన ఈ పోటీలలో వైద్య విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సూక్ష్మ కణజాల శాస్త్రం (మైక్రోస్కోపిక్ హిస్టాలజీ)లో తాము అధ్యయనం చేసే సూక్ష్మ కణజాల అంశాలను ఆకట్టుకునే రంగులతో చిత్రీకరించారు. హిస్టోలీ పేరిట జరిగిన ఈ పోటీలలో 21 వైద్య విద్యార్థి బృందాలు పాల్గొన్నాయని జిమ్‌సర్ ఎనాటమీ విభాగాధిపతి డాక్టర్ పి.నీలిమ తెలిపారు. విద్యార్థులకు వైద్య విద్యలోని అంశాలను గుర్తుంచుకునేలా చేయడానికి వినూత్న ప్రయత్నంగా ఈ పోటీలను నిర్వహించామని వెల్లడించారు. కాగా పోటీలలో విజేతలకు జిమ్‌సర్ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, డీన్ డాక్టర్ ఎస్‌పి.రావు బహుమతులను అందజేశారు.

సమ్మె కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -ఉక్కునగరం : రాష్ట్రంలో సమ్మెలో ఉన్న అంగన్‌వాడీలు, ఆశా, సర్వశిక్ష అభియాన్, పారిశుధ్య కార్మికుల సమస్యలపై కల్పించుకొని పరిష్కారం చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, కార్యదర్శులు జి.శ్రీనివాసరావు, నమ్మి రమణ మెయిల్ పంపించారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలనే వారు అమలుచేయాలని కోరుతున్నారని, వెంటనే స్పందించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు పరిధి పాత బస్టాండ్ వద్ద రూ.92 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, ఎఇ సుమన్, యుసిడి ఎపిడి వై.సంతోష్‌కుమార్, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు. పలువురికి పింఛన్లు పంపిణీ చేశారు.



భీమిలి పాత బస్టాండ్ వద్ద పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

నేరాలు ఘోరాలు

విఆర్‌ఒ ఆత్మహత్య

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మాకవరపాలెం మండలం శెట్టిపాలెం పంచాయతీ వీఆర్వోగా పని చేస్తున్న ప్రసాద్ ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లిలో ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు గత కొన్నేళ్లుగా తాగుడికి బానిసై కుటుంబ సభ్యులతో మనస్పర్థల కారణంగా ఆత్మహత్య చేసుకున్నట్లు టౌన్ ఎస్సై సుధాకర్ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

న్యూ పోర్టు క్రైం కానిస్టేబుల్ సస్పెన్షన్

ప్రజాశక్తి- గాజువాక, ఉక్కునగరం : ఓ మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కానిస్టేబుల్ వై.రామును నగర పోలీసు కమిషనర్ సోమవారం సస్పెండ్ చేశారు. రాము ప్రస్తుతం న్యూ పోర్టు పోలీస్ స్టేషన్ క్రైమ్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. 2013లో ఒక యువతి పట్ల ప్రేమ పేరుతో అసభ్యంగా ప్రవర్తించాడు. దీనిపై అప్పట్లో ఆమె 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. పోలీసు ఉన్నతాధికారులు హెచ్చరించడంతో రాము మిన్నకుండిపోయాడు. మళ్లీ ఇటీవల కాలంలో ఆమెను వేధించడం ప్రారంభించాడు. దీంతో ఆమె దువ్వాడ పోలీసులకు, నగర సిపి రవిశంకర్‌కు ఫిర్యాదు చేశారు. సిపి విచారణకు ఆదేశించారు. విచారణలో కానిస్టేబుల్ వేధిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో రామును సస్పెండ్ చేశారు. అతనికి సహకరించిన మరో ఇద్దరిపై కూడా వేటు పడే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఉడా కాలనీలో జనసేన పతాకావిష్కరణ

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి పరిధి మధురవాడ ఉడాకాలనీలో జనసేన పతాకాన్ని ఆ పార్టీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి పంచకర్ల సందీప్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో జనసేన జెండా ఎగిరేలా కృషిచేయాలన్నారు. జనవరి 1న అందరికీ నూతన సంవత్సరం గుర్తొస్తే నిరుద్యోగులకు మాత్రం జాబ్ కేలండర్ గుర్తొస్తుందన్నారు. ఏటా జనవరి 1 జాబ్ కేలండర్ విడుదలచేస్తామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి మాట తప్పారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పేకేటి శ్రీను, చంద్రరావు, కృష్ణయ్య, శ్రీకాంత్‌రెడ్డి, నాగోతి నరసింహనాయుడు, సంతోష్‌నాయుడు, దేవర శివ, శేఖర శ్రీనుబాబు, పిళ్లా శ్రీను పాల్గొన్నారు.



పింఛన్లను అందిస్తున్న కెకె.రాజు

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి- సీతమ్మధార : ప్రభుత్వం జనవరి నుంచి పెంచిన పెన్షన్లను జివిఎంసి 43వ వార్డు పరిధి వెంకటేశ్వర కాలనీలో లబ్ధిదారులకు ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, 43వ వార్డు కార్పొరేటర్ పి.ఉషశ్రీ పంపిణీచేశారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ, వాలంటీర్ల ద్వారా ఇంటింటికే వెళ్లి పెన్షన్లు పంపిణీచేయడం వల్ల లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడి పద్మావతి, సిఒ ధనలక్ష్మి, బైర వెంకట్, జక్కంపూడి సత్యనారాయణ, సూరాబత్తుల తిరుపతిరావు, బాద శ్రీనివాస్, కంచు పద్మశేఖర్, రంజాన్ వల్లి, ఎస్.నరసయ్య, గరికె రమ, బంగారమ్మ, ఆడారి పద్మ, అలివేణి, కమల కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించిన ప్రముఖులు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్నను ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. వీరు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయంలోనూ, గోదాదేవి సన్నిధిలోనూ, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించారు. వారికి ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించారు.

మున్సిపల్ కార్మికులపై నిర్బంధం

మున్సిపల్ కార్మికుల సమ్మెపై ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తోంది. పోటీ కార్మికులను తెచ్చి పనులు జరిపేందుకు ప్రయత్నిస్తుండగా కార్మికులు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. సమ్మె విచ్ఛిన్న కుట్రలను తిప్పికొడుతూ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. సోమవారం పలుచోట్ల నిరసనలకు దిగారు. వారి పోరాటానికి సిపిఎం, సిఐటియు, పలు ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి.

ప్రజాశక్తి-యంత్రాంగం

- లాసన్స్ బే కాలనీ యార్డు వద్ద 150 మంది అరెస్టు
- సమ్మె విచ్ఛిన్న కుట్రలను ఎక్కడికక్కడ తిప్పికొడుతున్న కార్మికులు
- విశాఖలో వంటావార్పు - అనకాపల్లిలో భోగి మంటలు వేసి నిరసన

అక్రమ అరెస్టులపై సిఐటియు ఖండన

మున్సిపల్ కార్మికులపై పోలీసులు, ప్రభుత్వ నిర్బంధం ఆపాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, అధ్యక్షులు కెఎం.శ్రీనివాసరావు కోరారు. అక్రమ అరెస్టులను వారు ఓ ప్రకటనలో ఖండించారు. డిమాండ్లను పరిష్కరించాలని, లేకుంటే తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.



లాసన్స్ బే కాలనీ యార్డు వద్ద నిరసనలో కూర్చున్న గంగారావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్

విశాఖ కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ : కనీస వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారానికి ఏడో రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో ఎంవిపి లాసన్స్ బే కాలనీ యార్డు వద్ద నిరసన తెలిపారు. వారి పోరాటానికి సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ మద్దతు తెలిపారు. ఈ యార్డు వద్ద వాహనాలను ప్రైవేటు వ్యక్తులతో జివిఎంసి అధికారులు బయటకు తీస్తుండగా జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన కార్మికులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని వాహనాలను అడ్డుకున్న కార్మికులను పక్కకు తొలగాలని కోరారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు తాము ఆందోళన విరమించేది లేదని కార్మికులు స్పష్టం చేసి వాహనాలు ఎదుట బైఠాయించారు. దీంతో పోలీసులు 150 మందిని అరెస్టు చేసి పోలీస్ బ్యారెక్స్ ఆవరణలో ఉన్న కల్యాణ మండపానికి తరలించారు. కొద్దిసేపటి తరువాత విడిచిపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించి సమస్యలు పరిష్కారం చేయకుండా పోలీసులను ఉపయోగించి అరెస్టులు చేయడం సిగ్గుమాలిన చర్య అని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.కృష్ణారావు, సహాయ కార్యదర్శి జెఆర్.నాయుడు అన్నారు. అరెస్ట్ అయినవారిలో యూనియన్ నాయకులు కె.కుమారి, ఆర్ శ్రీను, విజయ, కొండమ్మ, చెల్లయ్యమ్మ, గోపి, బేబీ, అనీ ఉన్నారు.

సూయజ్ ఫారం వద్ద

టౌన్ కొత్త రోడ్డు సూయజ్ ఫారం వద్ద వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. చెత్తాచెదారం తిని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు టి.నూకరాజు మాట్లాడారు. యూనియన్ నాయకులు ఎం.ఈశ్వరరావు, అప్పలరాజు, అనిత, రామలక్ష్మి, పెద్ద ఎత్తున పారిశుధ్య కార్మికులు, క్లాప్ డ్రైవర్లు పాల్గొన్నారు.



మధురవాడలో భిక్షాటన చేస్తున్న కార్మికులు



అరెస్టయి పోలీసు బ్యారెక్స్‌లో ఉన్న మున్సిపల్ కార్మికులు

మధురవాడలో భిక్షాటన

మధురవాడ : జివిఎంసి 5వ వార్డు పరిధి రాజీవ్‌గృహకల్ప కాలనీలో భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ (సిఐటియు) వార్డు అధ్యక్ష, కార్యదర్శులు జి.విజయ్, కె. ఎ్మ డి ాా జు మాట్లాడుతూ, కార్మికులకు, ప్రజలకు అండగా నిలిచి సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. పోటీ కార్మికులను పెట్టి పనులు చేయించాలని ప్రయత్నించడం తగదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుచేసి సమ్మె విరమింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జోన్ నాయకులు జి.కిరణ్, డి.అప్పలరాజు, యూనియన్ నాయకులు ఎం.సుశీలమ్మ, జి.శ్రీను, ఎస్.రాజు, భవాని, వి.సంధ్య తదితరులు పాల్గొన్నారు.

గాజువాకలో ర్యాలీ

గాజువాక : చినగంట్యాడ నుంచి పాత గాజువాక జంక్షన్ వరకు పారిశుధ్య కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత గాజువాక జంక్షన్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గాజువాక జోన్ కార్యదర్శి గొలగాని అప్పారావు మాట్లాడుతూ, నూతన సంవత్సరం సందర్భంగా అందరూ సంబరాలు జరుపుకుంటే మున్సిపల్ కార్మికులకు మాత్రం ఆ ఆనందం లేకుండా జగన్మోహన్‌రెడ్డి చేశారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని పోరాటం చేస్తుంటే కనీసం స్పందించకపోవడం దారణమన్నారు. జివిఎంసిలో మిగిలిన సెక్షన్లు నీటి సరఫరా, ఎలక్ట్రికల్, యుజిడి, వెటర్నరీ, పార్కు కార్మికులను కూడా సమ్మెలోకి దించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొవిరి అప్పలరాజు, ఎ.లోకేష్, గొల్ల రాము, నక్క నాగరాజు, గణేష్, చిన్నారావు, మీనాక్షి, కుమారి, అరుణ, సత్యవతి, హేమంత్‌కుమార్, ఎన్.రాజు, సుగుణాకర్‌రాజు, క్లాప్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం తగదు : గంగారావు

పిఎం పాలెం : మున్సిపల్ కార్మికుల సమస్యలు పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఇంత నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం సరికాదని 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు పేర్కొన్నారు. జివిఎంసి 6వ వార్డు పరిధి కారుషెడ్ కూడలిలోని మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరాన్ని సోమవారం డాక్టర్ బి.గంగారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి కుమార్ సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ, కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపట్టి ఏడు రోజులవుతున్నా మంత్రులు, మున్సిపల్ శాఖ అధికారులు ఇంతవరకు సంబంధిత అంశాలపై కార్మిక నాయకులతో చర్చలు జరపకపోవడం అన్యాయం అన్నారు. జగన్మోహన్‌రెడ్డి కార్మికులకు ఇచ్చిన వాగ్దానం అమలుకు ప్రయత్నాలు ప్రారంభించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్మికులు కుటుంబాలతో బతకడానికి కనీసం రూ.26 వేలు కోరుతున్నారని, అమలు చేయడానికి ఏమైందని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికులు ఆకలి పోరాటం చేస్తుంటే, మేయర్, ఇతర ప్రజాప్రతినిధులు చీపుర్లు పట్టుకుని ఊడ్చుతున్నారని, ఇలా ఎంత కాలం చేస్తారని ప్రశ్నించారు. పరిష్కారానికి మార్గం చూడకుండా పోటీ కార్మికులను పెట్టి సమస్యను మరింత జటిలం చేస్తున్నారని విమర్శించారు. కరోనా విస్తరిస్తున్న తరుణంలో మొండివైఖరి మంచిది కాదన్నారు. సమ్మె సమస్యలపై చర్చించేందుకు కౌన్సిల్ సమావేశం ఏర్పాటుచేయాలని మేయర్‌కు వినతిపత్రం ఇచ్చినా ఇంతవరకు స్పందించలేదన్నారు. పోలీసులు పెట్టి కార్మికులపై నిర్బంధం ప్రయోగించడం అత్యంత అమానుషమని పేర్కొన్నారు. సమస్యపై చర్చించి సమ్మెను విరమింపజేయకుంటే సిపిఎం పోరాటంలోకి దిగి, ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జోన్ కార్యదర్శి పి.రాజ్‌కుమార్, యూనియన్ జోన్ కార్యదర్శి సిహెచ్.శేషుబాబు, సిఐటియు కార్యకర్తలు కె.నాగరాజు, డి.సూరిబాబు, బి.అప్పారావు, కె.అర్జునమ్మ, కె.శుభ, ఉమ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



భోగి మంటలు వేసి నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

భోగి మంటలతో నిరసన

అనకాపల్లి : మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా ఏడవరోజు సోమవారం జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కార్యాలయం వద్ద భోగి మంటలు వేసి మా కడుపు మంటలు తీర్చండని నిరసన వ్యక్తం చేశారు. భోగీ మంటలు వెలుగులు చూసి తమ బతుకుల్లో చీకటి తొలగించి వెలుగులు నింపండని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఇప్పటికైనా తమ డిమాండ్లను పరిష్కరించాలని లేదంటే వాటర్, విద్యుత్ సరఫరా నిలిపేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిఐటియు నాయకులు గంటా శ్రీరామ్, సిఐటియు అధ్యక్షులు ఆర్. శంకరరావు, జి.సత్యనారాయణ, బొమ్మాల రాము, నిమ్మకాయల అజయ్, నూకరాజు, శివకుమార్, సంతోష్, గణేష్, శ్రీను, లక్ష్మణరావు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: మున్సిపల్ కార్మికల సమ్మె సోమవారం నాటికి ఆరో రోజుకు చేరుకుంది. ప్రభుత్వ మెండి వైఖరికి నిరసనగా నర్సీపట్నం అబీద్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(సిఐటియు) నర్సీపట్నం అధ్యక్షులు బొర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ, కరోనా కష్టకాలంలో సేవలందించిన వారిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తక్షణమే వీరి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ టి.ఈశ్వరరావు, కోశాధికారి నేతల దేముడు తదితరులు పాల్గొన్నారు.



కారు షెడ్ కూడలిలో శిబిరం వద్ద మాట్లాడుతున్న గంగారావు, కుమార్



గాజువాకలో ర్యాలీ, సభనుద్దేశించి మాట్లాడుతున్న గొలగాని అప్పారావు



నర్సీపట్నంలో నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి 5
మంగళవారం 2 జనవరి 2024

సిఎం జగన్‌కు పోస్టుకార్డులు

13వ రోజున సమ్మెలో సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసన



కెఎన్ఆర్ పేట పోస్టాఫీస్ వద్ద పోస్టుకార్డులతో నిరసన నినాదాలు చేస్తున్న సర్వశిక్ష ఉద్యోగులు

ప్రజాశక్తి- అనకాపల్లి : తమ సమస్యలను పరిష్కరించాలని 13రోజులుగా సమ్మె చేస్తున్న సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు సోమవారం ముఖ్యమంత్రి జగన్‌కు తమ సమస్యలతో కూడిన లేఖలను రాస్తూ, పోస్టు కార్డు ఉద్యమం నిర్వహించారు. కొత్తూరు నర్సింగరావుపేట పోస్ట్ ఆఫీస్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టి, పోస్టుకార్డులను రాసి సిఎం జగన్‌కు పోస్టు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, 20 ఏళ్ళుగా సమగ్ర శిక్షలో వివిధ విభాగాల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన పని పనిచేస్తున్న తమ సర్వీసులను క్రమబద్ధీకరించని ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీని నెరవేర్చి తమను రెగ్యులర్ చేయడంతోపాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో సంఘ నాయకులు ప్రెసిడెంట్ తట్టా కృష్ణ వైస్ ప్రెసిడెంట్ రామచంద్రరావు, సెక్రటరీ గొట్టేటి నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షులు పూడి వెంకటరావు, ముఖ్య సలహాదారు బొడ్డేడ అచ్యుతకృష్ణ ,సతీష్, నూకేశ్వరరావు, విజయ, నాయుడు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : ఎపి సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె సోమవారమూ కొనసాగింది. దీనిలో భాగంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పోస్ట్ కార్డులు రాసి సమస్యలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించకుంటే విద్యాశాఖ మంత్రి, సిఎం ఇళ్లను ముట్టడిస్తామని యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.పుండరీకాక్ష, ఎల్.చైతన్య హెచ్చరించారు. సిఎం హామీ మేరకు తమ ఉద్యోగాలు రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రాస్ పే అమలు చేయాలని, మూడు నెలలుగా బకాయి ఉన్న జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జి.లక్ష్మి, టి.శ్రీరామ్మూర్తి, వినోద్, రాంబాబు, వసుమతి, సయిదా సుల్తానా పాల్గొన్నారు.

పచ్చని చెట్లతో చక్కని ఆరోగ్యం



మొక్కలు నాటుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

ప్రజాశక్తి- అనకాపల్లి : పచ్చని చెట్లతో మానవాళికి చక్కని ఆరోగ్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లను పెంచాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం అనకాపల్లి రోడ్డులో ఉన్న జాతీయ రహదారి పై ఓవర్ వద్ద గల 'ఫ్లాగ్ మాస్ట్ పోల్' దగ్గర జాయింట్ కలెక్టర్ జాహ్నవి, ఇతర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. వెయ్యి మొక్కలను నాటడం లక్ష్యంగా పెట్టుకోగా,250 మొక్కలు నాటామని, మరో 750 మొక్కలు నాటాల్సి ఉందని సామాజిక అటవీశాఖ డిఎఫ్ఓ జి.లక్ష్మణ్ తెలిపారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్‌రాజ్, డిఆర్ఓబి.దయానిధి, డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఎ. హేమంత్, సిపిఒ జి.రామారావు, డిపిఒ ఆర్.శిరీషారాణి, గ్రామ, వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి మంజులవాణి పాల్గొన్నారు.

టెన్త్‌లో మంచి ఫలితాలు సాధించాలి



జెసి జాహ్నవికి డైరీ, కేలండర్ ఇస్తున్న యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి- అనకాపల్లి :అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, జాయింట్ కలెక్టర్ జాహ్నవిలను యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి శ్రీలక్ష్మి, గొంది చిన్న అబ్బాయి, కోశాధికారి జోగా రాజేష్, దేవుడు నాయుడు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు యుటిఎఫ్ సంఘ డైరీ, కేలండర్లను అందజేశారు.

జనసేన కార్యాలయం ప్రారంభం



జనసేన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పరుచూరి

ప్రజాశక్తి -కశింకోట : పొత్తులో భాగంగా అనకాపల్లి ఎమ్మెల్యే టిక్కెట్ ఏ పార్టీకి ఇచ్చినా టిడిపి, జనసేన శ్రేణులు గెలుపే లక్ష్యంగా ఉమ్మడిగా సమిష్టిగా పనిచేయాలని జనసేన అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరుచూరి భాస్కరరావు పిలుపునిచ్చారు. సోమవారం కశింకోటలో జనసేన పార్టీ కార్యాలయాన్నిప్రారంభించారు ఈ సందర్భంగా ఆ పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ జనసేన కార్యకర్తలు ఇప్పటి నుంచే కష్టపడాలని, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచనలు, ఆదేశాలకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. ర్యక్రమంలో జనసేన నాయకులు బుదిరెడ్డి చిన్న జిల్లా కార్యదర్శి పావాడ కామరాజు పాల్గొన్నారు.

తండ్రి ఆశయాలకు సిఎం జగన్ తూట్లు

కార్పొరేషన్లు, బడ్జెట్ రుణాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి : మాజీ మంత్రి కొణతాల



మాట్లాడుతున్న మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ

ప్రజాశక్తి-అనకాపల్లి : తన తండ్రి రాజశేఖరరెడ్డి ఆశయాలను కొనసాగిస్తారని ప్రజలంతా నమ్మి ఓట్లేసి గెలిపిస్తే, వాటికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తూట్లు పొడిచారనిమాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఆరోపించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం అప్పు రూ.10 లక్షల కోట్లుకు చేరిందని ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో కార్పొరేషన్, బడ్జెట్ రుణాలపై తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. సోమవారం. స్థానిక కొణతాల సుబ్రహ్మణ్యం ఘాట్లో విలేకరులతో మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలు, ,ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రాజెక్టులు, పథకాలలో ఏ ఒక్కటి సంపూర్తిగా అమలు పరచలేదన్నారు. విభజన హామీలను సాధనలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వెయ్యి రోజులు పైబడి కార్మికులు, ప్రజా సంఘాలు ఉద్యమిస్తున్న కనీసం అఖిలపక్షాలను తీసుకువెళ్లి మోడీని నిలదీయలేని పరిస్థితి ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రధాని మోడీ అవినాభావ సంబంధం ఉండటంవల్లే కేంద్రాన్ని జగన్మోహన్ రెడ్డి డిమాండ్ చేయలేకపోతున్నారన్నారు. కేరళ తరహాలో రాష్ట్ర ప్రభుత్వమే పరిశ్రమలను నడపాలన్నారు. బడ్జెట్లో 15 నుంచి 20శాతం ప్రభుత్వ ఆస్తులపై ఖర్చు చేయాలని కాగ్ స్పష్టం చేస్తున్నా, దాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టలేదన్నారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఆచరణలో జరగడం లేదని ఆరోపించారు. దీనిపై ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి



తెలుగు యువ నేత శ్రీనివాస్‌ను అభినందిస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి- కశింకోట : రాష్ట్ర ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ సర్పంచ్ గొంతిని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాసరావును స్థానిక టిడిపి నేతలు, కార్యకర్తలు గజమాలతో సత్కరించారు.కార్యక్రమంలో గొంతిని నాయుడుబాబు, పాల సంఘం అధ్యక్షులు గూడుపు ప్రకాష్, అచ్చర్ల, తాళ్లపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులునాయినంశెట్టి రామారావు, ఉల్లింగల రమేష్, మాజీ సర్పంచ్ కర్రి దుర్గ నాయుడు. గొంతిని చిరంజీవి , జెర్రిపోతుల నూకునాయుడు బుద్ధిరెడ్డి గంగయ్య, ఎంపిటిసి బుదిరెడ్డి అప్పుడు,నారిపల్లి ప్రసాద్, కోన రమణ, కోన మాణిక్యం, సేనాపతి కృష్ణ. పాల్గొన్నారు

సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

ప్రజాశక్తి - కశింకోట : సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు అమలు చేయాలన్న డిమాండ్‌తో నినాదాలు చేస్తూ కశింకోట మండలంలో భవన నిర్మాణ కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు.. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు టి. అప్పారావు, ఎస్ . శ్రీనివాసరావు, డి. శ్రీను, టి .శేషగిరిరావు, సిఐటియు. జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ కార్మిక సంక్షేమ బోర్డు ఇచ్చిన లేబర్ కార్డు ఉన్న ప్రతి బిల్డింగ్ వర్కర్‌కు వివాహం, మరణం, ప్రమాదం, డెలివరీలు ఇతరత్రా సందర్భాల్లోనూ అలాగే కార్మికుల పిల్లలకు సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సంక్షేమ ప్రయోజనాలు అందేవన్నారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచికార్మిక సంక్షేమ బోర్డు నుండి ఎటువంటి పథకాలు కార్మికులకు అందడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, కార్మికసంక్షేమ బోర్డుకు పునరుజ్జీవాన్ని కల్పించి, కార్మికులకు పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పి నాగేశ్వరరావు పి చిన్న, నాగేశ్వరరావు కె రాము, బి శేషు, కె గోవింద, పి భవాని, టి శ్రీనివాసరావు, పి పెదనాగేశ్వరరావు, కె దుర్గన్న, సిహెచ్ నానాజీ, జి.శివ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు

కొణతాలకు కాంగ్రెస్ నేతల అభినందన



మాజీ మంత్రి రామకృష్ణను అభినందిస్తున్న కాంగ్రెస్ నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి : గవరపాలెం కొణతాల సుబ్రహ్మణ్యం ఘాట్ వద్ద మాజీ మంత్రి కొణతాల రామకృష్ణను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సోమవారం దుశ్శాలువాతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మలపు రెడ్డి కోటేశ్వరరావు, బోయిన భానుమూర్తి యాదవ్, కత్తెర శ్రీధర్, కాళ్ళ సత్యనారాయణ, తగరంపూడి గణపతి, సూరి శెట్టి ఆదిబాబు, బి. బాలమురళి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆశావర్కర్ దుర్మరణం

- పిహెచ్‌సికి వచ్చి తిరిగి వెళుతుండగా ఘటన
- బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆశాల ఆందోళన

ప్రజాశక్తి- అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల మెయిన్‌రోడ్డు సాయిబాబా ఆలయం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆశావర్కర్ మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే... తుమ్మపాల ఆరోగ్య కేంద్రంలో తోటాడ అమ్మాజీ 2006 నుంచి ఆశ వర్కర్‌గా పనిచేస్తుంది. నూతన సంవత్సర వేడుకలకు ఆస్పత్రికి ఉదయం ఎనిమిది గంటలకల్లా హాజరుకావాలని ఆశ కార్యకర్తలందరికీ అధికారులు మెసేజ్ పెట్టడంతో ఆస్పత్రికి వెళ్లిన అమ్మాజీ, తిరిగి ఇంటికి వస్తుండగా, సాయిబాబా గుడి దగ్గర ప్రమాదంలో మృత్యువాత పడింది. చోడవరం వైపు నుంచి అనకాపల్లి వైపు వెళ్తున్న ఆటో ఢీకొట్టడంతో అమ్మాజీ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ప్రమాదంలో అమ్మాజీతో పాటు వస్తున్న మరో ఇద్దరు ఆశ కార్యకర్తల్లో పీలా మంగ తలకు తీవ్ర గాయం కాగా, ప్రమీల స్వల్ప గాయాలకు గురైంది. అమ్మాజీ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించగా, మంగ, ప్రమీలను చికిత్స నిమిత్తం అనకాపల్లి ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన ఆశా కార్యకర్త కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం చెల్లించాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గాయాల పాలైన ప్రమీల,మంగ కి మెరుగైన వైద్యం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కె. శాంతి, ఈ.పార్వతి, కోశాధికారి సుర్యకళ డిమాండ్ చేశారు. కేసును పట్టణ పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





డిఎంహెచ్‌ఒ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఆశాలు, పక్కనే అమ్మాజీ ఫైల్‌ఫోటో

అమ్మాజీ కుటుంబానికి న్యాయం చేయాలి

- సిఐటియు ఆధ్వర్యాన ఆశాల ఆందోళన

అనకాపల్లి :రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తుమ్మపాల పిహెచ్‌సి పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్త తోటాడ అమ్మాజీ కుటుంబానికి న్యాయం చేయాలని, ప్రభుత్వం 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ప్రమాదంలో గాయపడిన ఇద్దరు ఆశలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ ఎన్టీఆర్ ఆసుపత్రి వద్ద ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే.శాంతి, ప్రధాన కార్యదర్శి ఈ పార్వతి, కోశాధికారి సూర్య కళ, కార్యదర్శి కే వరలక్ష్మి, గంటా శ్రీరామ్ పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు పరామర్శ

ఆశా కార్యకర్త అమ్మాజీ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ బృందం కోన లక్ష్మణ, బి. రవి కుమార్, వాయిబోయిన. శేఖర్ స్థానిక ప్రైవేట్ ఆసుపత్రి చికిత్స పొందుతున్న ఆశా కార్యకర్తలు మంగ, ప్రమీలలను పరామర్శించారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (నేక్) ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆశ్వర్యంలో నిరుద్యోగ యువత స్వయంఉపాధికి ఎలక్ట్రీషియన్, ప్లంబర్, సర్వేయర్ కోర్సులలో 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0' పథకం కింద ఉచిత శిక్షణ, ఉపాధికి నేరుగా దరఖాస్తులు కోరుతున్నట్లు నేక్ సహాయ సంచాలకులు రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి పాసై, 15-45 ఏళ్ల వయసు కలవారై ఉండాలన్నారు. రెండు నెలలు పాటు శిక్షణ ఉంటుందన్నారు. మాకవరపాలెం 'నేక్' శిక్షణ కేంద్రంలో శిక్షణ సమయంలో స్టేషనరీ ఉచితంగా అందజేస్తామన్నారు. శిక్షణ నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో వుంటుందని, శిక్షణ పూర్తయిన తర్వాత సంబంధిత రంగంలో (ప్రైవేటు సెక్టారులలో) ఉపాధి కల్పిస్తామన్నారు. శిక్షణకు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదన్నారు. ఇతర వివరాలకు.7780275922 ఫోన్ నెంబరులో సంప్రదించాలన్నారు.

కేలండర్ ఆవిష్కరణ



ఆర్ఎం లాజిస్టిక్స్ న్యూ ఇయర్ కేలండర్ ఆవిష్కరిస్తున్న కొణతాల

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆర్ఎం లాజిస్టిక్స్ న్యూ ఇయర్ కేలండర్‌ను మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, వర్తక సంఘ అధ్యక్షులు కొణతాల లక్ష్మీనారాకొణతాల సుబ్రహ్మణ్యం ఘాట్ వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర చర్చా వేదిక నాయకులు బుద్ధ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



పైలాను సత్కరిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

ప్రజాశక్తి- కె.కోటపాడు: మండలంలోని గొండుపాలెం గ్రామంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం 8వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలో భాగంగా స్వామికి సుప్రభాత సేవ విశేష పూజలు జరిగాయి పెదముసిడివాడకు చెందిన తోడ పెద్ద సేవ భక్తిరంజకంగా సాగింది. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. వార్షికోత్సవంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొనగా, ఆయనను ఉత్సవ కమిటీ ఘనంగా సత్కరించింది. గొండుపాలెం గౌరీ సేవాసంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

వైసిపి పట్టణ ఉపాధ్యక్షులుగా మద్దాల



మద్దాల రమణబాబు

ప్రజాశక్తి- అనకాపల్లి : వైసిపి పట్టణ ఉపాధ్యక్షులుగా అనకాపల్లి వేల్పుల వీధికి చెందిన మద్దాల రమణ బాబును నియమిస్తూ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. తనను పట్టణ ఉపాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ డాక్టర్ సత్యవతి, వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తామన్నారు.

ఉక్కు పరిరక్షణ ప్రతిజ్ఞ

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద 1005వ రోజుకు దీక్షలు



దీక్షా శిబిరంలో ప్రజా సంఘాల నేతలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణను ఆపాలంటూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద తలపెట్టిన రిలే దీక్షలు సోమవారానికి 1005వ రోజుకు చేరుకున్నాయి. దీనిలో భాగంగా విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెసి నాయకులు ఉక్కు పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపుతూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం ప్రకటించే వరకు పోరాటం ఆగదని నాయకులు ప్రతిన బూనారు. దీక్షా శిబిరం వద్ద నూతన సంవత్సరం సందర్భంగా విశాఖ ప్రజలకు, కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైస్ ఛైర్మన్ ఎం.మన్మధరావు మాట్లాడారు. విశాఖ ఉక్కు ప్రజల సంపద అని అన్నారు. ప్లాంటును పూర్తిస్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో నడిపించాలన్నారు. అప్పుడే లాభాల బాట పడుతుందని తెలిపారు. తమ రాజకీయ ప్రయోజనాలను ప్రస్తుతం పక్కన పెట్టి కేంద్రంతో పోరాడి స్టీల్‌ప్లాంట్ రక్షణకు వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు చిత్తశుద్ధితో పూనుకోవాలని, అందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. దీక్షల్లో మల్కాపురం జోన్ హెచ్‌పిసిఎల్ కాంట్రాక్టు కార్మికులు, మున్సిపల్, మురా కార్మికులు కూర్చున్నారు. కార్యక్రమానికి సిఐటియు మల్కాపురం జోన్ అధ్యక్షులు కె.పెంటారావు అధ్యక్షత వహించారు. ప్రతిజ్ఞ కార్యక్రమంలో జెఎసి నేతలు పి.మణి, పడాల రమణ, ఎం.సూరీడు, లక్ష్మి (ఐద్వా), వై.రాజు (కెవిపిఎస్), కెవిపి చంద్ర మౌళి (మెడికల్ రిప్స్), టి.కామేశ్వరరావు (ప్రజారోగ్య వేదిక) గణేష్ (డివైఎఫ్ఐ), ఎల్‌జె.నాయుడు (ఎస్ఎఫ్ఐ), జివి.రమణ (వార్వా), జి.నాయిన బాబు (రైతు సంఘం), పి.వెంకటరావు (హాస్పిటల్స్), ఎ.సింహాచలం (తోపుడు బండ్లు), ఎం.చంటి (ప్రజానాట్యమండలి), సిహెచ్ కాసుబాబు పాల్గొన్నారు.

నేటి నుంచి నీటి సరఫరా బంద్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని మరిచారని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు పి..వెంకటరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి హామీలను విస్మరించడంతో 46 వేల మంది కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నారన్నారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో నీటి సరఫరా కార్మికులను కూడా సమ్మెలోకి దించాలని నిర్ణయించుకున్న ప్రకారం జివిఎంసిలో మంగళవారం నుంచి నీటిని బంద్ చేయనున్నామన్నారు. 22, 18 వార్డులలో సోమవారం జరిగిన కార్మికుల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. సమావేశంలో యూనియన్ నాయకులు కె.వెంకటరావు, త్రినాథ్, చలపతి, శంకర్ రెడ్డి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్యాంగ్ రేప్ నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖలో దళిత బాలికపై సామూహిక అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని విదసం ఐక్య వేదిక రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ బూసి వెంకట రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మైనర్ ఆడపిల్ల సామూహిక అత్యాచారానికి గురికావడం ఆందోళన కలిగిస్తోందన్నారు.

ఈ కేసులో హోటల్ సిబ్బందిని కూడా విచారించాలని, మైనర్ బాలికతో ముక్కుమ్మడిగా యువకులు హోటల్‌లోకి వెళితే ఆ సమాచారం పోలీసులకు ఇవ్వాల్సి ఉన్నా ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో సంఘ ముఖ్య సలహాదారు ఎస్ఆర్.వేమన, సహాయ కన్వీనర్ ఈతలపాక సుజాత పాల్గొన్నారు..

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి -అచ్యుతాపురం : విలువైన కాలాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని ఎస్ఎ సన్యాసినాయుడు విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం అచ్యుత జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫేర్‌వెల్ పార్టీలో మాట్లాడుతూ చదువుతున్న సమయంలో విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించకుని, ఉన్నత ప్రమాణాల సాధించాలనే కృషి పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు

వీడ్కోలు సభకు అధ్యక్షత వహించిన కళాశాల వ్యవస్థాపకులు పల్లి శేషగిరిరావు మాట్లాడుతూ 30ఏళ్లుగా తమ కాలేజీలో విద్యనభ్యసించిన ఎందరో విద్యార్థులు నేడు ఉన్నతస్థానాల్లో స్థిరపడ్డారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అనంతరం ఎస్ఎ సన్యాసినాయుడును సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాముని సత్కరించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి లాలం రాము, వైసిపి నేత కోన బుజ్జి, కోఆప్షన్ సభ్యుడు నిర్మల్ కుమార్, వైసిపి మండల శాఖ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు, కళాశాల ప్రిన్సిపల్ రాజాన సత్యనారాయణ, అచ్యుత స్కూల్ ప్రిన్సిపాల్ అల్లు శ్రీనివాసరావు, అధ్యాపకులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు..

పండ్లు, ఔషధ మొక్కల పంపిణీ

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : పండ్లు, ఔషధ మొక్కలు పంచి ఆంగ్ల నూతన సంవత్సరాన్ని గ్రీన్ క్లైమేట్ సంస్థ స్వాగతించింది. సోమవారం ఉదయం ఎంవిపి కాలనీలోని ఎఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాల వద్ద సంస్థ ప్రతినిధులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ఎస్‌వివిపి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్, ఎఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.కాసు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాబూరావు అవుట్?



టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి అనిత డౌట్?



తీవ్రంగా ఆశావహుల ప్రయత్నాలు-ఎమ్మెల్యే అభ్యర్థులుగా తెరపైకి కొత్త ముఖాలు

ప్రజాశక్తి-కోటవురట్ల:రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఎమ్మెల్యేలు ఆయా ప్రాంతాలలో 2024 ఎన్నికల సీట్లు తీవ్రంగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. సీట్లు పదిల పరుచుకునేందుకు పాట్లు పడుతున్నారు. ఇందులో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించి ప్రస్తుత ఎమ్మెల్యే గొల్ల బాబురావు "అవుట్" అంటూ జోరుగా ప్రచారం సాగుతుంది. దీంతో, తాడేపల్లి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు వైసిపి వర్గాలే జోరుగా చర్చించుకుంటున్నారు. 2024లో జరగనున్న ఎన్నికలకు సంబంధించి ఎమ్మెల్యే అభ్యర్థిగా బాబురావు తప్పించి వేరొకరిని బరిలో దించేందుకు గట్టి ప్రయత్నాలు సాగుతున్నాయి. గొల్ల బాబూరావుకు రాజ్యసభ సభ్యులు ఇస్తారని చర్చించుకుంటున్నారు. పాయకరావుపేట వైసిపి సీటును మాజీ ఐఆర్‌ఎస్ రవికుమార్ సతీమణి అనురాధకు ఇచ్చేందుకు అధిష్టానం ఆలోచిస్తున్నట్లు ప్రచారం.

ఇదిలా ఉండగా ఇప్పటికే నియోజవర్గంలో గడచిన ఆరు నెలలుగా ప్రచారం చేసుకుంటున్న పెదపాటి అమ్మాజీ సీటు కోసం ప్రయత్నాలు సాగుస్తున్నారు. వంగవీటి గీత ప్రస్తుతం ఎంపీగా ఉన్నారు. ఆవిడకు కూడా సీటు రావచ్చని లేదా తానేటి వనిత ప్రస్తుత హెూమ్ మంత్రికి దక్కవచ్చని ప్రచారం సాగుతుంది. అదేవిధంగా మరోవైపు ఇటీవల టిడిపి నుంచి పోటీ చేసి ఓడిపోయిన డాక్టర్ బంగారయ్య కూడా గట్టి ప్రయత్నం చేస్తున్నారు.

ఇదిలా ఉండగా టిడిపి నుండి సీటు కోసం వంగలపూడి అనితకు టికెట్ "డౌట్ "అని మరోవైపు నియోజకవర్గంలో వాడి వేడి చర్చ జరుగుతోంది. గడచిన సార్వత్రిక ఎన్నికల్లో ఆమె నియోజకవర్గ టిడిపి నాయకుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవడంతో ఆమెను కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా టిడిపి నుంచి పోటీలో నిలబెట్టారు. ప్రస్తుత హెూం మంత్రి వనిత చేతిలో అనిత ఓడిపోయారు. ప్రస్తుతం పాయకరావుపేట నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. అయితే ఇక్కడ టిడిపి, జనసేన పొత్తులో భాగంగా టిడిపి నుండి ఆమెకు సీటు దక్కడం డౌట్‌ని పలువురు టిడిపి శ్రేణులు సహా జనసేన నాయకులు ప్రచారం సాగిస్తున్నారు

అదేవిధంగా జనసేన పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీ శివకుమారి పాయకరావుపేట నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానంటూ ప్రచారం సాగుతోంది. నియోజక వర్గంలో జనసేన పార్టీ నుంచి కీలక భూమిక పోషిస్తున్న గెడ్డం బుజ్జి వర్గం నుంచి తీవ్ర స్థాయిలో వంగలపూడి అనిత వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. గతంలో గెలిచిన అనిత గెడ్డం బుజ్జి పై పలు కేసులు బనాయించడంతో ఆయన తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. పలు సందర్భాల్లో ఇటీవల బహిరంగ సమావేశాల్లో సైతం ఆయన ఆవేదన వెళ్లగక్కుతూ వస్తున్నారు. గెడ్డం బుజ్జి ప్రియ నాయకులైన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు బుజ్జిని సముదాయించే ప్రయత్నం చేసినా ససేమేర అన్నట్లు సమాచారం.

ఇదిలా ఉండగా బిజెపి నుండి రాజీనామాకు సిద్ధమవుతున్న కీలక నాయకుడు తోట నాగేష్ కూడా జనసేన పార్టీలో చేరుతున్నట్లు సమాచారం. ఇటువంటి సందర్భంలో టిడిపి ఇన్చార్జి వంగలపూడి అనిత తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంటుంది. తోట నాగేష్‌కు గెడ్డం బుజ్జికి గల బంధుత్వంతో అనితకు సీటు డౌటేనని తీవ్రస్థాయిలో చర్చించుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ పార్టీ సీటు ఎవరు దక్కించుకుంటారో అని నియోజకవర్గ వ్యాప్తంగా చర్చ కొనసాగుతోంది.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-నక్కపల్లి:జాతీయ స్థాయి హాకీ పోటీలకు 18 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, బిఎస్ హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు తెలిపారు. నక్కపల్లి హాకీ క్రీడా మైదానంలో నవంబర్ 3 నుండి 5వ తేదీ వరకు జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్ -17 రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ లో బాలికల విభాగం నుండి ఏపీలో వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న వారిలో 18 మంది హాకీ క్రీడాకారులు ప్రతిభ కనబరచడంతో జాతి స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. నక్కపల్లి నుండి క్రీడాకారులు ఎం.పూర్ణిమ, పి.విష్ణు వర్ధిని, మిగిలిన ప్రాంతాల్లో 16 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని, ఏపీ జట్టు తరపున ఈనెల 1 నుండి నుండి కర్ణాటక కొడగు జిల్లా మెడికర్ లో 67వ ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులుకు ట్రాగ్ షూట్‌లు, షూస్ పంపిణి చేశారు. అధ్యక్షులు చిన్న అప్పారావు, కార్యదర్శి తాతాజీ, బాపట్ల పిజికల్ డైరెక్టర్ వీర భద్రం, టీమ్ మేనేజర్ వాసంతి, పరవాడ పీడీ తులసి సత్యవతి, నక్కపల్లి హైస్కూల్ పిడి లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు రామచంద్రరావు, కోచ్ రాంబాబు, కె.నానాజీ, రమణ, ప్రసాద్, రమేష్‌లు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.



ఎంపికైన క్రీడాకారులతో పీడీలు, కోచ్‌లు



పంపిణీ చేస్తున్న ఎంపిటిసి

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని పెదతీనార్ల గ్రామ ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు వృద్ధులకు, పేద మహిళలకు దుప్పట్లు, కంచాలు పంపిణీ చేశారు . పెదతీనార్ల పంచాయితీ దొండవాకలో చర్చిలో సోమవారం న్యూ ఇయర్ వేడుకలు పురస్కరించుకొని వంద మంది మహిళలకు దుప్పట్లు, కంచాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కే.సుధీర్, కల్పన, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నాన్ షెడ్యూల్ పివిటిజిలకు

జన్‌మన్ పథకం వర్తింపజేయాలి

ప్రజాశక్తి-రోలుగుంట:నాన్ షెడ్యూల్(పివిటిజి) ఆదిమ తెగ గిరిజనులకు జన్ మన్ పథకం వర్తింపజేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.గోవిందరావు డిమాండ్ చేశారు. సోమవారం రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ పిత్రిగడ్డ గ్రామంలో పివిటిజి గిరిజన గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పివిటిజి కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్ మన్ పథకమన్నారు. ఈ కార్యక్రమం కింద కచ్చా ఇళ్లతో నివసిస్తున్న పీవీటీజీ కుటుంబాలకు కొత్త ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించబడుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ పథకాన్ని నాన్ షెడ్యూల్ ప్రాంతాల్లో వర్తింప చేయాన్నారు. జన్ మన్ కార్యక్రమం కింద ప్రతి లబ్ధిదారుడికి ఇంటి నిర్మాణానికి రూ.2.3 లక్షలు మంజూరు చేస్తారన్నారు.షెడ్యూల్ ఏరియాలో కలపాలని ఆదివాసులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడంతో ఈ పథకం నాన్ షెడ్యూల్ ఏరియాలోని పివిటిజిలకు దరిచేరకుండా పోతుందన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పివిటిజి గిరిజనులకు ఈ పథకాన్ని వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొర్ర కొండబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోవిందరావు

3న పంచాయతీరాజ్ సదస్సు

ప్రజాశక్తి-యస్.రాయవరం: ఆంధ్రప్రదేశ్ సర్పం చుల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్‌ల ఆధ్వర్యంలో ఈనెల 3న మంగళగిరిలో జరగనున్న పంచాయతీరాజ్ సదస్సు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు యేజర్ల వినోద్ రాజు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌ల నిధులు, అధికారాలను తొలగించిందన్నారు.రాజకీయాలకతీతంగా సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్ ఐక్యమై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ఈ రాష్ట్ర సదస్సులో రూపొందించడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాజకీయాలకతీతంగా సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్ జయప్రదం చేయాలని పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు యేజర్ల వినోద్ రాజు తెలిపారు.



వెంకన్నను దర్శించుకుంటున్న భక్తులు

ఉపమాకలో ధనుర్మాసోత్సవాలు

ప్రజాశక్తి -నక్కపల్లి:ఉపమాక వెంకన్న ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. సోమవారం నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో భక్తుల తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ధనుర్మాసోత్సవాలు గత కొన్ని రోజుల నుంచి వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగానే సోమవారం పరమపదం ఉత్సవం నిర్వహించారు. స్వామివారిని అద్భుతంగా అలంకరించారు. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, నండూరి రాజ గోపాలాచార్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రసన్న

5న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:విజయవాడలోఈ నెల 5న జరిగే దర్నాని జయప్రదం చేయాలని ఏపి మిడ్డేమిల్ పథకం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.ప్రసన్న పిలుపునిచ్చారు. సోమవారం నర్సీపట్నం సిఐటియు కార్యాలయంలో ఆమె మాట్లాడారు. కార్మికులకు వేతనాలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న బకాయి బిల్లులు వేతనాలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతీ పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్, యూనిఫారంను అందించాలన్నారు. హైస్కూల్లో వంట చేస్తున్న కార్మికులకు వేతనాలు నిర్ణయించి అమలు చేయాలని, స్కూల్ విలీనం పేరుతో తొలగించిన కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని తదితర డిమాండ్ల సాధనకై ధర్నాను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మీడ్డేమీల్ పథకం కార్మిక సంఘం నాయకులు చిన్నతల్లి, సత్యవతి, నూకరాజు, జగది తదితర్ల పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న అయ్యన్నపాత్రుడు

అయ్యన్న సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు సమక్షంలో నాతవరం మండలానికి చెందిన పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. సోమవారం నర్సీపట్నంలో అయ్యన్న ఇంటి వద్ద ఈ కార్యక్రమం జరిగింది. మాధవనగరం గ్రామానికి చెందిన గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామనికి చెందిన 25 మంది, కెవి.శరభవరం నుంచి కొంత మంది పార్టీలో చేరారు. వీరందరికి అయ్యన్న పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, నూతన సంవత్సరం నాడు టీడీపీలో చేరికలు జరగడం శుభ సూచికమన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాతవరం మాజీ జెడ్పీటీసీ కరక సత్యనారాయణ పాల్గొన్నారు.

కదం తొక్కుతూ..పదం పాడుతూ..


ఎస్.రాయవరంలో కబడ్డీ ఆడుతూ..

-ఆటపాటలతో నిరసన
-సమ్మె శిబిరాల్లో నూతన సంవత్సర వేడుకలు
-కొనసాగిన అంగన్‌వాడీల ఆందోళనలు


అనకాపల్లిలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మె శిబిరాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించి కేక్‌లను కట్ చేశారు. పలు చోట్ల ఆటలతో నిరసనలు తెలియజేశారు.

నక్కపల్లి:అంగన్వాడీ వర్కర్స్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యూటీఎఫ్ నేతలు కోరారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ వర్కర్స్ చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 21 వ రోజుకు చేరింది. మండల పరిషత్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహారదీక్ష శిబిరం వద్ద అంగన్వాడి వర్కర్స్ చేపట్టిన సమ్మెకు యుటిఎఫ్ నేతలు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.అంగన్వాడి వర్కర్స్ చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం స్పందించి 26 వేలు కనీస వేతనం చెల్లించాలని కోరారు. గ్రాట్యూటీ అమలు, ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శిబిరం వద్ద అంగన్వాడీలు న్యూ ఇయర్ కేక్ కట్ చేశారు.కుటుంబాలను వదిలిపెట్టి రోడ్డుపైనే న్యూ ఇయర్ వేడుకలను చేసుకోవలసిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నేతలు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి, ప్రాజెక్టు అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి, యూనియన్ నాయకులు కవిత, లక్ష్మీ రాజ్యం, మంగ లక్ష్మీ, రమణమ్మ, జయ, ఆర్‌వికె లక్ష్మీ పాల్గొన్నారు .

కోటవురట్ల:మండలంలో అంగన్వాడీలు చేపట్టిన దీక్ష 20వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా నూతన సంవత్సరం సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు తహసిల్దార్ కార్యాలయం వద్ద సీఎం గారు హామీ నెరవేర్చాలంటూ ముగ్గులు వేసి నిరసన తెలిపారు. కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

చీడికాడ:మండలంలోని 13 సచివాలయాల వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సిఐటియు నేత రొంగలి దేవుడి నాయుడు ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టారు. సచివాలయ అధికారులకు మెమోరాండాలు అందజేశారు.మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కురచా జయమ్మ నారాయణమూర్తి ఇల్లు వద్ద నిరసన చేసి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు

నర్సీపట్నం టౌన్:పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ముగ్గులు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎపి అంగ్‌వాడి వర్క్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రాజెక్టు నాయకులు వి.సామ్రాజ్యం మాట్లాడుతూ, ఐసిడిఎస్‌కు తగిన బడ్జెట్ కేటాయించాలని, వేతనాలు పెంచాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె విరమించేది లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఈరెల్లి చిరంజీవి, మహలక్ష్మీ కృష్ణవేణి, సోభ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం:మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా కబడ్డీ, పులి మేక ఆడుతూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, వెంకటలక్ష్మి, పద్మ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ పాల్గొన్నారు.

అనకాపల్లి : అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె 21వ రోజున సోమవారం అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్లో సాంస్కృతిక కార్యక్రమాలతోనిరసన తెలియజేశారు. సమ్మె శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి కే.లోకనాథం, ఎపిఎస్‌ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పిఎన్‌విపి పరమేశ్వరరావు సందర్శించి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ కార్యదర్శి తనూజ, జిల్లా కమిటీ సభ్యులు ఉమా నారాయణమ్మ, కష్ణవేణి, రామలక్ష్మి, సాయి పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం మండలంలో తురకలపూడి, బుచ్చయ్యపేట దీక్షా శిబిరాల వద్ద సోది, వీధినాటకాలు, అనుకరణలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యకలాపాలు చేశారు. కార్యక్రమంలో ఆది వరలక్ష్మి, ఎలిసెట్ట అమ్మాజీ, లక్ష్మి, చిలకమ్మ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



చీడికాడలో...

అచ్యుతాపురం : అంగన్వాడీల సమ్మెలో భాగంగా తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సమ్మె శిబిరాన్ని సిఐటియు మండల కన్వీనర్ కె సోము నాయుడు సందర్శించారు.మణికంఠ భవన నిర్మాణ కార్మిక సంఘ ప్రతినిధులు దీక్షలో కూర్చుని తమ మద్దతు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తల ఎలమంచిలి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు బి జయ వరలక్ష్మి మరియు భవన నిర్మాణ కార్మికుల ప్రతినిధులు బండారు అప్పలనాయుడు పాల్గొన్నారు.

చోడవరం: అంగన్వాడీల సమ్మెలో భాగంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్‌వి నాయుడు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సూర్యకాంతం, కాంతం పాల్గొన్నారు.

కె.కోటపాడు :అంగన్వాడీల సమ్మె శిబిరంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు గాడి ప్రసాద్ పాల్గొని, ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేయడం దుర్మార్గమని విమర్శించారు. 21రోజులుగా అంగన్వాడీలు రోడ్డెక్కి ఆందోళన చేస్తుంటే, వారి సమస్యలను పరిష్కరించే తీరిక సిఎం జగన్‌కు, ప్రభుత్వ పెద్దలకు లేకపోవడంశోచనీయమని, దీనికి గుణపాఠం తప్పదనిహెచ్చరించారు.ఎపిటిఎఫ్ మండల అధ్యక్షులు సూరెడ్డి శ్రీనివాసరావు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు నాయకులు ఎం.లక్ష్మీ కళావతి జ్యోతి రామలక్ష్మి సాయిలక్ష్మి పాల్గొన్నారు.

రాంబిల్లి : సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలు ఈనెల 3న జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని, మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ చందక రామకృష్ణ, బిల్డింగ్ యూనియన్ నాయకులు, శీరం రాంబాబు అంగన్వాడీ యూనియన్ నాయకులు, బద్ధిమంగా, సుజాత, నూక రత్నం, సావిత్రి, సంతోషి, రమణమ్మ పాల్గొన్నారు.

మునగపాక: అంగ న్వాడీలు సమ్మె శిబిరం వద్ద కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఒకరి కొకరు తెలియ చేసుకున్నారు. ఎపిటిఎఫ్ నాయకులు రామ్మోహనరావు, శంకర్ అంగన్వాడీల శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు. సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిసెట్టి సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ బ్రహ్మాజీ, అంగన్వాడీ రామలక్ష్మి, జయలక్ష్మి, సరస్వతి, హేమలత, ఉమా, తులసి లక్ష్మి పాల్గొన్నారు.

దేవరాపల్లి:తమ సమస్యలు పరిష్కరించాలని అంగనవాడీలు ఆట పాటలు, కోలాటాలతో వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. దీక్షలకు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న, బిటి దొర నిలిచారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి జి.వరలక్ష్మి, పి. కన్నతల్లి, సన్యాసమ్మ, కె. కోమలి, చెల్లయ్యమ్మ, జయ, రమణమ్మ, పాల్గొన్నారు.

పరవాడ:సమ్మె చేస్తున్న అంగన్వాడీలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద దీక్షాశిబిరంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, నూతన సంవత్సర వేడుకలు చేసుకున్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, అంగన్వాడి యూనియన్ నాయకులు సిహెచ్ దేవి, జి అమ్మాజీ, వెంకటలక్ష్మి, పార్వతి పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కోలాటం ఆడారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఇక్కడ చేపట్టిన సమ్మె 21వ రోజుకు చేరింది. అందులో భాగంగా కోలాటం, ఆటపాటలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వై.తులసి మాట్లాడుతూ సమ్మెలు చేస్తున్న కార్మికులపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండించారు. అంగన్వాడీలను ఉద్యోగాల నుండి తొలగిస్తామని నోటీసులిస్తున్నారని, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముగ్గురు అంగన్వాడీలను జిల్లా కలెక్టర్ తొలగిస్తూ ఉత్వర్వులు జారీచేయడం చట్టవ్యతిరేకమని మండిపడ్డారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పి.మణి, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు పి.వెంకట్‌రెడ్డి, ఎఐటియుసి అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ అసోసియేషన్ కార్యదర్శి పి.శ్యామలదేవి, కార్యదర్శి గుడివాడ అరుణ, ఐఎఫ్‌టియు అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి పి.లక్ష్మి పాల్గొన్నారు.

భీమునిపట్నం : డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్లు, సహాయకులు భీమిలి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ శిబిరాన్ని సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు సందర్శించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కంటే రూ.1000 ఎక్కువ వేతనం ఇస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి నేడు మాట తప్పారన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే తాడేపల్లిలోని సిఎం క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ మాట్లాడుతూ, అంగన్‌వాడీ ఉద్యమాన్ని క్రూరంగా అణచి వేసిన ఫలితంగా చంద్రబాబు అధికారానికి దూరమయ్యారని గుర్తుచేశారు. సిఐటియు నాయకులు ఆర్‌ఎస్‌ఎన్.మూర్తి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) భీమిలి ప్రాజెక్ట్ గౌరవాధ్యక్షులు ఆర్.వెంకటలక్ష్మి, నాయకులు పద్మావతి, కొవ్వాడ లక్ష్మి, వివిధ సెక్టార్ల లీడర్లు పాల్గొన్నారు.

పెందుర్తి : పెందుర్తిలో అంగన్‌వాడీ వర్కర్లు కబడ్డీ, కోలాటం ఆడారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బృందావతి మాట్లాడుతూ 21 రోజు నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడం దుర్మార్గమన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డికి గట్టిగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌డి కార్యకర్తలు భవాని, దేవి తదితరులు పాల్గొన్నారు.


భీమిలిలో మాట్లాడుతున్న గంగారావు


విశాఖలో కోలాటం అడుతున్న అంగన్‌వాడీలు